

ఇందిరమ్మనగర్‌లో స్థానికులతో మాట్లాడుతున్న గజ్జెల నాగేష్



అమీర్‌పేట ప్రాంతంలో రోడ్డుపై నీరు నిలవడంతో ప్రజల అవస్థలు



లాలాపేటలోని ఓపెన్ నాలాలో ప్రవాహం

మళ్లీ కుమ్మింది.. వరద పారింది



హనుమాన్ గల్లీలో చేరిన వర్షపు నీరు

సికింద్రాబాద్, సనత్‌నగర్, కంటోన్మెంట్ జోన్ల బృందం : ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాలకు సికింద్రాబాద్, సనత్‌నగర్, కంటోన్మెంట్ నియోజకవర్గాల్లోని రహదారులు, బస్తీలు జలమయమయ్యాయి. బుధవారం సాయంత్రం నుంచి గురువారం ఉదయం వరకు కురిసిన వర్షానికి కంటోన్మెంట్‌లోని రసూల్‌పురా హనుమాన్ గల్లీ, ఇంద్రమ్మనగర్, శ్రీ లంక బస్తీల్లో పలు ఇళ్లల్లోకి నీరు చేరింది. ట్రాన్స్‌ఫోర్ట్ రోడ్‌లోని ఇంద్రప్రస్థా, ఎస్‌బీఐ కాలనీ వద్ద భారీ వృక్షాలు, విద్యుత్ స్తంభాలు నేలకొరిగాయి. లాలాపేట కల్వర్టు వద్ద వరదకు రోడ్డు కోతకు గురైంది. ప్రొ. జయశంకర్ స్టేడియంలో భారీగా వరద నీరు చేరింది. బౌద్ధనగర్‌లోని పలు ప్రాంతాల్లో రోడ్లు దెబ్బతిన్నాయి. ఇళ్లలోకి మురుగు నీరు చేరడంతో నివాసితులు నానా ఇబ్బందులు పడ్డారు. తుకారాంగేట్ నందనార్ నగర్‌లోని గణేష్ దేవాలయం వద్ద వరద నీరు సాఫీగా వెళ్లేందుకు డ్రైనేజీ మ్యాన్‌హోళ్ల పైకప్పులు తెరిచి పెట్టారు. అక్కడ ఎలాంటి సూచిక బోర్డు ఏర్పాటు చేయకపోవడంతో ప్రమాదాలు జరిగే ఆస్కారం ఉందని స్థానికులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఎగువ నుంచి వస్తున్న వరద ఉద్ధృతితో బేగంపేట ప్రధాన నాలా పరవళ్లు తొక్కుతోంది. నాలా పరీవాహక ప్రాంతాలైన అల్లంతోటబావి, మయూరిమార్గ్, బ్రాహ్మణ వాడీ, ప్రకాష్‌నగర్ ఎక్స్‌టెన్షన్ ప్రాంతాల్లో నీరు నిలిచి ప్రజలు ఇబ్బందులు గురవుతున్నారు.



లాలాపేట ఫ్లైఓవర్ కింద..



ప్రొ. జయశంకర్ స్టేడియంలో భారీగా నిలిచిన నీరు



సుభాష్ బొమ్మ వద్ద గుంతలమయమైన రోడ్డుపై నిలిచిన నీరు



రియోపాయింట్ హోటల్ వద్ద రోడ్డుపై పారుతున్న మురుగు



వరద సాఫీగా పారేందుకు నందనార్ నగర్ గణేష్ టెంపుల్ వద్ద మ్యాన్‌హోళ్ల పైకప్పులు తెరిచి ఉంచిన దృశ్యం

నేల కొరిగిన భారీ చెట్లు..

కంటోన్మెంట్ పరిధి ట్రాన్స్‌ఫోర్ట్ రోడ్ లోని ఇంద్రప్రస్థా, ఎస్‌బీఐ కాలనీల్లో భారీ చెట్లు నేలకొరిగాయి. సనత్‌నగర్ ఎస్‌ఆర్‌టీ 125 వద్ద భారీ వృక్షం నేలకొరగడంతో ఆ మార్గంలో రాకపోకలు నిలిచిపోయాయి. అత్యవసర టీమ్ రంగంలోకి దిగి భారీ చెట్టుని తొలగించి రాకపోకలు సాగించేలా చర్యలు చేపట్టారు.



సనత్‌నగర్ ఎస్‌ఆర్‌టీ 125 వద్ద పెక్కిలించుకు పోయిన చెట్టు



గన్‌రాక్ కాలనీలో నేలకూలిన భారీ చెట్టు

కాలనీల్లో పర్యటిస్తూ.. బాధితులకు భరోసా కల్పిస్తూ

బౌద్ధనగర్: ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాలకు పలు ప్రాంతాలు జలమయమయ్యాయి. ఆయా డివిజన్లలో కార్పొరేటర్లు పర్యటిస్తూ బాధితులకు భరోసా కల్పిస్తున్నారు. గురువారం డివిజన్‌లోని న్యూ అశోక్ నగర్, ఎల్‌ఎస్‌నగర్, కౌసర్ మసీదు ప్రాంతాల్లో కార్పొరేటర్ కంది శైలజ ఏఈ శశిధర్‌తో కలిసి కలిసి పర్యటించి స్థానికులతో మాట్లాడారు.

చిలకలగూడ : కార్పొరేటర్ సామల హేమ భవానీనగర్, కిందిబస్తీ, ఫ్రైడేమార్కెట్, శ్రీనివాసనగర్, షాబాద్‌గూడ, మహ్మద్‌గూడ, ఉప్పరిబస్తీ, బ్రాహ్మణబస్తీ తదితర ప్రాంతాల్లో పర్యటించి స్థానికులతో మాట్లాడారు. డీఆర్‌ఎఫ్ బృందాలు, జీహెచ్‌ఎంసీ సిబ్బంది రౌండ్ ది క్లాక్ సేవలు అందిస్తున్నారని, పరిసరాలను ఎప్పటికప్పుడు పరిశుభ్రం చేయాలని, విద్యుత్ స్తంభాలను తాకరాదని సూచించారు.

అడ్డగుట్ట: అడ్డగుట్టలోని ఏ-సెక్షన్‌లో గురువారం కార్పొరేటర్ లింగాని ప్రసన్నలక్ష్మి జలమండలి ఏఈ స్రవంతితో కలిసి పర్యటిస్తూ స్థానికుల సమస్యలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా స్థానికులు డ్రైనేజీ సమస్య గురించి ఆమె దృష్టికి తీసుకురాగా నూతనంగా సీవరేజీ పైప్‌లైన్లు వేయిస్తానని హామీ ఇచ్చారు.







ఆ నిర్మాణాలు ఆపండి

- 'మాధవరం ఎస్టేట్'కు బోర్డు నోటీసులు

కంటోన్మెంట్: కంటోన్మెంట్ ఆరో వార్డు పరిధిలో అక్రమంగా చేపట్టిన వివాదస్పద అపార్ట్‌మెంట్‌ల నిర్మాణాన్ని తక్షణమే నిలిపివేయాలంటూ 'మాధవరం ఎస్టేట్' నిర్మాణదారులకు బోర్డు అధికారులు నోటీసులు జారీ చేశారు. 15 రోజుల్లో నిర్మాణాన్ని తొలగించాలని సీఈఓ ఆదేశాలు ఇచ్చారు. ఆరో వార్డు రాజధాని కో-ఆపరేటివ్ హౌజింగ్ సొసైటీ సమీపంలోని స్థలంలో అక్రమ నిర్మాణాలను తమ సిబ్బంది గుర్తించినట్లు సీఈఓ పేర్కొన్నారు. ఈ స్థలంలో జీ ప్లస్ ఫోర్ అంతస్తులతో కొనసాగుతున్న రెండు అపార్ట్‌మెంట్ నిర్మాణాన్ని వెంటనే నిలిపివేయకపోతే బోర్డు తరఫున చర్యలు తీసుకుంటామని నోటీసుల్లో పేర్కొన్నారు.

'ఎస్టీలలో ఎరుకల కులం వెనుకబాటు'

ఉస్మానియా యూనివర్సిటీ: ఎస్టీలలోని ఎరుకల కులం వెనుకబడి ఉందని పలువురు వక్తలు పేర్కొన్నారు. గురువారం ఓయూలో ఎరుకల యువజన, విద్యార్థి, నిరుద్యోగ చైతన్య సంఘర్షణ సభ జరిగింది. కార్యక్రమానికి విద్యార్థి నేత మేడ శ్రీను అధ్యక్షత వహించగా ఎరుకల సంఘం రాష్ట్ర అధ్యక్షులు కూతాడి కుమార్ ముఖ్యఅతిథిగా హాజరై ప్రసంగించారు. విద్యా, ఉద్యోగ, ఆర్థిక, రాజకీయ, సామాజికంగా వెనుకబడిన ఎరుకల కులం అభివృద్ధికి ప్రత్యేక నిధిని ఏర్పాటు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఉషాకిరణ్, అడ్వకేట్ రమణ, విద్యార్థి నేతలు గుడిపల్లి రవి, పరశురాం, హరీష్ తదితరులు పాల్గొన్నారు.

చికిత్స పొందుతూ ఓయూ కాంట్రాక్ట్ ఉద్యోగి మృతి

ఉస్మానియా యూనివర్సిటీ/అడ్డగుట్ట: రోడ్డు ప్రమాదంలో ఓయూ కాంట్రాక్ట్ ఉద్యోగి మృతి చెందిన



ఘటన లాలాగూడ పోలీస్ స్టేషన్ పరిధిలో జరిగింది. ఏఎస్‌ఐ రామిరెడ్డి వివరాల ప్రకారం.. మానికేశ్వర్‌నగర్ బస్తీకి చెందిన జాన్‌కుమార్ (35) ఓయూ మెస్ కిచెన్‌మెట్‌గా పనిచేస్తున్నాడు. ఈ నెల 18న నడుచుకుంటూ వెళ్తుండగా గుర్తుతెలియని వాహనం ఢీకొట్టడంతో తలకు గాయం కావడంతో చికిత్స చేయించుకున్నాడు.గురువారం శ్వాస తీసుకునేందుకు ఇబ్బంది పడుతుండటంతో కుటుంబ సభ్యులు గాంధీకి తరలించగా చికిత్స పొందుతూ మృతి చెందినట్లు పోలీసులు పేర్కొన్నారు.

అక్రమార్కులూ పన్ను చెల్లించాల్సిందే

- ఎట్టకేలకు ఉద్యోగులకు డీఏ చెల్లింపు
- బోర్డు కీలక నిర్ణయం

కంటోన్మెంట్: అక్రమ నిర్మాణాల క్రమబద్ధీకరణ, ఆస్తిపన్ను పెంపు కోసం బోర్డు చర్యలు చేపట్టింది. ఆధార్ లింక్ చేసుకోని వారికి నల్లా బిల్లులు పంపేందుకు రంగం సిద్ధమైంది. బోర్డు ఉద్యోగులకు ఎట్టకేలకు ఏడాదిన్నర ఆలస్యంగానైనా డీఏ ఇచ్చేందుకు బోర్డు తీర్మానించింది. డ్రైనేజీ మరమ్మతులు, నాలాలు, చెరువుల్లో పూడిక తీత పనులకు అవసరమైన అధునాతన సామగ్రి కొనుగోలు చేయాలని నిర్ణయించారు. తిరుమలగిరి చెరువు అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం కూడా ముందుకు రావడంతో అదనపు నిధులతో సుందరీకరించాలని తీర్మానించారు. స్థూలంగా ఇదీ గురువారం జరిగిన బోర్డు సమావేశం సారాంశం. బోర్డు అధ్యక్షుడు బ్రిగేడియర్ సోమశకంర్ నేతృత్వంలో జరిగిన సమావేశంలో సీఈఓ మధుకర్ నాయక్, సివిలియన్ నామినేటెడ్ సభ్యుడు రామకృష్ణ పాల్గొన్నారు.

చర్చకు వచ్చిన అంశాలు..

- తొలుత సీఈఓ వివిధ సర్క్యులర్ ఎజెండాల జారీ పూర్వాపరాలను బోర్డుకు వివరించారు. తిరుమలగిరి చెరువు అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం రూ.3 కోట్లు కేటాయించేందుకు ముందుకు వచ్చిందని అయితే ఈ పాటికే బోర్డు రూ.2.90 కోట్లతో పనులు చేపట్టిందని, రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చే నిధులతో సుందరీకరణ చేపట్టనున్నట్లు వెల్లడించారు.
- బోయిన్‌పల్లి పోలీసు స్టేషన్ సమీపంలోని జీఎల్‌ఆర్ సర్వే నెంబర్ 558లోని బీ-4 కేటగిరీకి చెందిన 5.44 ఎకరాల స్థలాన్ని సీ కేటగిరీలోకి మార్చడికి అవసరమైన చర్యలు చేపడుతూ తీర్మానం చేశారు.
- 18 నెలల అనంతరం బోర్డు ఉద్యోగులకు పెరిగిన డీఏ మొత్తాన్ని అమలు చేసేందుకు బోర్డు ముందుకొచ్చింది. రాష్ట్ర ప్రభుత్వం ఉద్యోగులకు డీఏను గతేడాది జనవరి నుంచి 20.02శాతం నుంచి 22.75శాతానికి పెంచింది.
- ఉచిత మంచినీటి సరఫరా పథకం కోసం ఆధార్ లింక్ చేసుకున్న వారికి మాత్రమే పథకాన్ని అమలు చేస్తూ, మిగతా వారికి నల్లా బిల్లులు పంపాలని నిర్ణయించారు. నెలకు 20వేల లీటర్ల కన్నా ఎక్కువ నీటిని వాడుకునే వారికి కూడా అదనపు బిల్లులు పంపనున్నారు.
- జేబీఎస్ పరేడ్ గ్రౌండ్ మెట్రో స్టేషన్ సమీపంలోని 1735 గజాల బోర్డు స్థలాన్ని పెయిడ్ పార్కింగ్ కోసం ఎల్ అండ్ టీ మెట్రోకు అప్పగిస్తూ తీర్మానం చేశారు.
- బొల్లారంలోని కంటోన్మెంట్ జనరల్ ఆసుపత్రిలో రూ.17 లక్షల సొంత నిధులతో డయాలసిస్ సెంటర్ ఏర్పాటు చేస్తామన్న శ్రీ జైన్ శ్రావణ్ చారిటబుల్ ట్రస్ట్ ప్రతిపాదనకు బోర్డు ఆమోదం తెలిపింది. ఈ సెంటర్‌కు ట్రస్ట్ పేరు పెట్టాలన్న షరతును కూడా అంగీకరించింది.
- కృష్ణపురి కాలనీలోని రైజింగ్ సన్ అపార్ట్‌మెంట్ నిర్మాణదారులకు ఇచ్చిన 248 నోటీసుకు స్పందించకపోవడంతో, అక్రమ నిర్మాణం కూల్చివేసేందుకు బోర్డు ఆమోదం తెలిపింది.
- అక్రమ నిర్మాణాలు, బోర్డు స్థలాల ఆక్రమణలకు సంబంధించినే కేసులు పెద్ద సంఖ్యలో పేరుకుపోతున్న నేపథ్యంలో అదనపు స్టాండింగ్ కౌన్సిల్ నియామకానికి బోర్డు ఆమోదం తెలిపింది.



బోర్డు సమావేశంలో పాల్గొన్న సభ్యులు

పురాతన భవనాలకు నోటీసులు

రాంగోపాల్‌పేట్: బేగంపేట్ సర్కిల్ పరిధిలోని పురాతన భవనాలను జీహెచ్‌ఎంసీ అధికారులు నోటీసులు జారీ చేస్తున్నారు. గత వారం రోజుల నుంచి ఎడతెరిపి లేకుండా వర్షాలు కురుస్తుండటంతో శిథిలావస్థకు చేరిని భవనాలను గుర్తించి ఏసీపీ క్రిష్టఫర్ ఆధ్వర్యంలో సర్కిల్ పరిధిలోని పురాతన భవనాలకు నోటీసులు జారీ చేస్తున్నారు. ఈ భవనాల్లో ఉంటున్న వాళ్లు వెంటనే ఖాళీ చేయాలని హెచ్చరిస్తున్నారు. గురువారం ఏసీపీ క్రిష్టఫర్, చైన్‌మెన్ నర్సింగ్ రావు సెకండ్ బజార్, మోండా తదితర ప్రాంతాల్లో పురాతన భవనాలను నోటీసులు జారీ చేశారు.

అంబేడ్కర్ విగ్రహం అద్భుతం

ఉస్మానియా యూనివర్సిటీ: తెలంగాణ సచివాలయం ఎదుట డాక్టర్. బీఆర్ అంబేడ్కర్ విగ్రహాన్ని ఏర్పాటు చేయడం అద్భుతమని భీమ్ ఆర్మీ చీఫ్ చంద్రశేఖర్ ఆజాద్ పేర్కొన్నారు. గురువారం యూపీ నుంచి నగరానికి వచ్చిన ఆయన ఎమ్మెల్సీ కవితతో కలిసి అంబేడ్కర్ విగ్రహం, అమరుల స్థూపం తదితర ప్రదేశాలను సందర్శించారు. పార్లమెంట్ ఎదుట కూడా అంబేడ్కర్ విగ్రహాన్ని ఏర్పాటు చేయాలన్నారు.

మొండిబండ నగర్ వాసులకు 'డబుల్' ఇళ్లు కేటాయించాలి

అడ్డగుట్ట: మాయమాటలతో ప్రజలను మోసం చేస్తూ కాలం వెల్లదీస్తున్న బీఆర్‌ఎస్ ప్రభుత్వాన్ని రాష్ట్ర ప్రజలు ఇక నమ్మబోరని మాజీ మేయర్ బండా కార్తీకరెడ్డి అన్నారు. అడ్డగుట్టలోని మొండిబండ నగర్‌లో కూలిన గుడిసెలను గురువారం ఆమె సందర్శించి బాధితులకు బియ్యం బస్తాలు అందజేసి మాట్లాడారు. బీఆర్‌ఎస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి తొమ్మిదేళ్లు గడిచినా అడ్డగుట్టలోని మొండిబండ నాగర్ గుడిసె వాసులకు డబుల్ బెడ్రూమ్‌లు కేటాయించకపోవడం బీఆర్‌ఎస్ ప్రభుత్వం వైఫల్యానికి నిదర్శనమన్నారు. గుడిసెలు కూలి ఇప్పటికి నాలుగు రోజులు గడుస్తున్నా బాధితులను పరామర్శించేందుకు స్థానిక ఎమ్మెల్యే, కార్పొరేటర్ కూడా రాకపోవడం సిగ్గుచేటన్నారు. బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు కిషన్‌రెడ్డి దృష్టికి బస్తీవాసుల సమస్యలను తీసుకెళ్లి వాటి పరిష్కారం కోసం ప్రయత్నిస్తామన్నారు. శివారెడ్డి, మహేష్‌గౌడ్, వీరన్న, ఉదయ్ యాదవ్, మంద సురేష్, సాయిబాబా, వేణుగోపాల్, బస్తీవాసులు వీరమ్మ, రాముడు, ఏసుపాదం పాల్గొన్నారు.



బియ్యం బస్తాలు అందజేస్తున్న కార్తీకరెడ్డి

వరద బాధితులకు అండగా ఉంటా

కంటోన్మెంట్: కంటోన్మెంట్ పరిధిలో వర్షాల కారణంగా ఇళ్లు కూలడంతో పాటు ఇతరత్రా సమస్యలు ఎదుర్కొంటున్న బాధితులకు అండగా ఉంటానని బీఆర్‌ఎస్ నేత శ్రీగణేశ్ అన్నారు. ఏడో వార్డు శాస్త్రినగర్‌లో పర్యటించి బాధితుల కుటుంబాలను పరామర్శించారు. ఇళ్లు కూలిపోయిన జీవన్, క్రిస్టీ, మార్తమ్మలకు వ్యక్తిగతంగా ఆర్థిక సాయం అందజేశారు. ప్రభుత్వం తరఫున కూడా పరిహారం అందేలా కృషి చేస్తానన్నారు. వర్షాకాలంలో ప్రజలు అందరూ అప్రమత్తంగా ఉండాలన్నారు.


కట్టమైసమ్మ ఆలయ అభివృద్ధికి కృషి

చిలకలగూడ : చిలకలగూడ కట్టమైసమ్మ, నల్లపోచమ్మ ఆలయ హక్కుదారులకు డిప్యూటీ స్పీకర్ తీగుళ్ల పద్మారావు గురువారం ప్రభుత్వం తరుపున ఆర్థిక సాయం అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. చిలకలగూడ కట్టమైసమ్మ ఆలయాన్ని అన్నివిధాల అభివృద్ధి చేసేందుకు కృషి చేస్తున్నామని, త్వరలోనే ఇంజినీరింగ్ నిపుణులతో బ్లూప్రింట్‌ను సిద్ధం చేసి కార్యాచరణ ప్రారంభిస్తామన్నారు. కట్టమైసమ్మ ఆలయానికి 22 మంది హక్కుదారులు ఉండగా, ఒక్కొక్కరికి రూ.6 వేలు చొప్పున ఆర్థికసాయం అందించారు. కార్యక్రమంలో ఆలయ ఈఓ మహేందర్‌గౌడ్ పాల్గొన్నారు.



చిలకలగూడ కట్టమైసమ్మ ఆలయ ఈఓ, హక్కుదారులతో డిప్యూటీ స్పీకర్ పద్మారావు

బేగంపేట సర్కిల్ డిప్యూటీ కమిషనర్‌గా శంకర్



సనత్‌నగర్: జీహెచ్‌ఎంసీ బేగంపేట సర్కిల్ డిప్యూటీ కమిషనర్‌గా శంకర్ బాధ్యతలు చేపట్టారు. ఇటీవల జరిగిన డీసీల బదిలీల్లో భాగంగా ఆయన కాప్రా సర్కిల్ నుంచి బేగంపేట సర్కిల్‌కు బదిలీపై వచ్చారు. ఈ సందర్భంగా శంకర్ మాట్లాడుతూ.. వర్షాలు విస్తతంగా కురుస్తున్న దృష్ట్యా జీహెచ్‌ఎంసీ అత్యవసర బృందాలు నిరంతరం అప్రమత్తంగా ఉంటాయని ముఖ్యంగా వాటర్ లాగింగ్ పాయింట్లపై ప్రత్యేక దృష్టిసారించి ఎప్పటికప్పుడు నీటిని తొలగించి ప్రజలకు ఇబ్బందులు లేకుండా చూస్తున్నట్లు చెప్పారు. పురాతన శిథిల భవనాలపై కూడా దృష్టి పెట్టి వాటి తొలగింపునకు చర్యలు తీసుకోనున్నట్లు ఆయన వెల్లడించారు.

రెయిన్ కోట్లు, కవర్ల అందజేత

బౌద్ధనగర్: వర్షం కారణంగా ఇబ్బందులు పడుతున్న ప్రజలకు తమ వంతు సహాయ సహకారాలు అందిస్తున్నామని బీజేపీ సీనియర్ నాయకులు మద్దెర్ల శ్యామ్ సుందర్ తెలిపారు. గురువారం బౌద్ధనగర్ డివిజన్‌లోని లోతట్టు ప్రాంతాలైన న్యూ అశోక్ నగర్, ఎల్‌ఎన్ నగర్‌లో ఆయన పర్యటించారు. వర్షం కారణంగా అవస్థలు పడుతున్న పలువురు ప్రజలకు ఆహార ప్యాకెట్లు, రెయిన్ కోట్లు, మెడిసిన్స్, ఇల్లు కురుస్తున్న వారికి ప్లాస్టిక్ కవర్లు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. వర్షాకాల సమయంలో లోతట్టు ప్రాంతాలపై అధికారులు, నాయకులు ఎప్పటికప్పుడు ప్రత్యేక దృష్టి సారించాల్సిన అవసరం ఉందన్నారు. ఈ పర్యటనలో నాయకులు రాజ్‌కుమార్, సురేష్, విజయ్, వినోద్, సంపత్ తదితరులు పాల్గొన్నారు



నేటి నుంచి జాబ్‌డ్రైవ్

సనత్‌నగర్: డాన్‌బాస్కో అనుబంధ సంస్థ దిశ ఆధ్వర్యంలో ఈ నెల 28, 29, 30 తేదీల్లో జాబ్‌డ్రైవ్ నిర్వహిస్తున్నట్లు ఆ సంస్థ ప్రతినిధి ఐవాన్‌వాజ్ ఒక ప్రకటనలో తెలిపారు. కస్టమర్ కేర్ ఎగ్జిక్యూటివ్, టీమ్ లీడర్, అకౌంటెంట్, హెచ్‌ఆర్ రిక్రూటర్, బ్రాంచ్ మేనేజర్ పోస్టులకు ఇంటర్వ్యూలు నిర్వహించడం జరుగుతుందన్నారు. ఆయా రోజుల్లో ఉదయం 10 నుంచి మధ్యాహ్నం 3 గంటల వరకు బంజారాహిల్స్ రోడ్డు నెంబర్-3లోని లుంబినీ అమృత ఛాంబర్స్‌లో జాబ్‌మేళా కొనసాగుతుందన్నారు. మరిన్ని వివరాలకు 94946 98219, 91548 98481 సంప్రదించాలన్నారు.

బాధితులకు ఆర్థికసాయం

రసూల్‌పురా: వర్షాలతో ఇళ్లు కూలిపోయిన పేదలకు గృహాలక్ష్మి పథకం ద్వారా ఇళ్ల నిర్మాణానికి కృషి చేస్తామని రాష్ట్ర ఖనిజాభివృద్ధి సంస్థ చైర్మన్ మన్నె క్రిశాంక్ హామీ ఇచ్చారు. గత రెండు రోజులుగా కురుస్తున్న భారీ వర్షాలకు బోర్డు ఏడో వార్డు తిరుమలగిరి శాస్త్రినగర్‌లో ఆరిఫా, ముత్యాలమ్మ గు డి సమీపంలో జీవన్, రేణుకల ఇళ్ల పై కప్పు కూలడంతో గురువారం క్రిశాంక్ పరిశీలించి తన వంతుగా ఆర్థిక సాయం చేశారు.

IN THE COURT OF THE HON'BLE FIRST JUNIOR CIVIL JUDGE: CITY CIVIL COURT: SECUNDERABAD.
O.S. No.812 OF 2020

BETWEEN:
Elizabeth Clare Wilson W/o Carlton Richard Tocher, aged 53 years, Occ: Household, R/o 11-5-292, HP Road, Moosapet, Hyderabad.
...Plaintiff/s
AND
1. Philip Tocher S/o Late R.H. Tocher, aged 72 years, Occ: Ex. M.L.A. Office at: 6-3-1100/1, Coon Apartments, Raj Bhavan Road, Somajiguda, Hyderabad.
2. Helen Tocher D/o Late R.H. Tocher, aged 70 years, Occ: Nurse.
3. Hosey Earl Tocher D/o Late R.H. Tocher, aged 69 years, Occ: Business.
4. Sandra Tocher D/o Late T.H. Tocher, aged 60 years, Occ: Household.
5. Clive Tocher S/o Late R.H. Tocher, aged 59 years, Occ: Business,
Both No.2 to 5 R/o 1-11-99/1/1, Opp: Hanuman Temple, Shamlal Buildings, Begumpet, Hyderabad.
...Defendant/s. 2&4
Please take notice that the above suit Vide O.S. No.812/2020 if filed by the plaintiff against the defendants and the said suit is posted on 18-08-2023 for Defendants No. 2 & 4 your appearance and counter if any, therefore you (D2 and D4) are hereby called upon to appear either in person or through an advocate in the above suit before the above said court on 18-08-2023 at 10:30 AM failing which the suit will be decided on merits in your absence.
//by Order of the Hon'ble Court//
Sd/- C. JANARDHAN, Advocate
Off: Plot No.43, Shakthi Nagar, Bharathnagar, Hyderabad Ph: 9440573825

సాక్షి
మీరు వివాహ, జన్మదిన, పదవీ విరమణ శుభాకాంక్షలు, శ్రద్ధాంజలి, వర్ధంతి, జయంతి,
వ్యాపార, ఉద్యోగ ప్రకటనలు, నోటీసులు, బహిరంగ ప్రకటనలు
మొదలగు అన్ని రకాల ప్రకటనలు సాక్షి దినపత్రిక కొరకు సంప్రదించండి.
9912220378
9912220379